# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 43-యేసు పిలాతు ఎదుట ఉంచబడుట

(JESUS BEFORE PILATE)



సమర్పించినవారు

## బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**Bible Stories for Children to Read and Color**

## 43 - యేసు పిలాతు ఎదుట ఉంచబడుట

(JESUS BEFORE PILATE)



# 43 - యేసు పిలాతు ఎదుట ఉంచబడుట

(JESUS BEFORE PILATE)

*యోహాను 19:1-16*

పిలాతు అను పేరుగల ఒక మనుష్యుడు రోమా గవర్నరుగా ఉండెను. యేసును శిక్షించుటకును లేదా విడిపించుటకును పిలాతుకు అధికారము ఉండెను. యేసును అనేక ప్రశ్నలువేసి విచారించిన తరువాత యేసు ఎటువంటి తప్పుచేయలేదని పిలాతు తెలుసుకొన్నాడు. యేసు విడుదల చేయబడవలసియున్నదని పిలాతు గ్రహించాడు. యేసు ఎటువంటి తప్పుచేయలేదని పిలాతు ప్రజలకు తెలియజేశాడు. అందుకు ప్రజలు కోపముతో తెచ్చుకొని యేసును సిలువ వేయాలని కేకలు వేసిరి. పిలాతు వారికి భయపడినాడు. దానితో పిలాతు యేసును కొరడాలతో కొట్టించి ఒక ముండ్ల కిరీటమును ఆయన తలపై పెట్టించినాడు. దీనితో ప్రజలు యేసుమీద జాలిపడి విడచి పెట్టమని కోరుదురని పిలాతు తలంచెను. అయితే "యేసును శిలువ వేయుము" అని ప్రజలు కేకలు వేసిరి. అందువలన యేసును శిలువ వేయుటకు పిలాతు తన మనుష్యులకు అప్పగించెను.

ప్రార్థన

ప్రియమైన యేసూ! మాకొరకు నీవు అనుభవించిన శ్రమలన్నిటికొరకు నీకు వందనములు. మా శిరస్సులు వంచి నిన్ను మారాజుగా ఆరాధించుచున్నాము. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

యెషయా 53:5

"మన యతిక్రమ క్రియలనుబట్టి అతడు గాయపరచబడెను, మన దోషములనుబట్టి నలుగగొట్టబడెను, మన సమాధానార్థమైన శిక్ష అతనిమీద పడెను, అతడు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది."

# పూరేడు పిట్ట



పూరేడు పిట్ట తన సమయములో ఎక్కువ భాగము నేలపై గడుపును. తాను ప్రమాదములో పడినప్పుడు మౌనముగా ఉండి శత్రువు వెళ్ళిపోయేంత వరకు ఎదురు చూచుచుండును.

యేసు కూడా తన శిలువ శ్రమల కాలములో మౌనముగా ఉండెను. ఇది శత్రువులకు భయపడి కాదు కాని మనందరి కొరకు తాను శ్రమపడి మరణించవలసి యున్నదని యేసుకు తెలియును. ఇప్పుడు తాను చెప్పిందానికంటే తాను చేయబోయే కార్యము ఎంతో ప్రాముఖ్యమైనది.



## కీర్తనలు 36:1-4

1 “నేను దేవునికి భయపడను, గౌరవించను” అని
దుర్మార్గుడు తనలో తాను చెప్పుకొన్నప్పుడు
అతడు చాలా చెడ్డ పని చేస్తున్నాడు.
2 ఆ మనిషి తనకు తానే అబద్ధం చెప్పుకొంటు
న్నాడు. ఆ మనిషి తన సొంత తప్పులను చూడడు.
కనుక అతడు క్షమాపణ వేడుకోడు.
3 అతని మాటలు కేవలం పనికిమాలిన అబద్ధాలే.
అతడు తెలివిగలవాడు కాజాలడు, మేలు చేయడం
నేర్చుకోలేడు.
4 రాత్రిపూట, అతడు పనికిమాలిన సంగతులు తలు
స్తూంటాడు. అతడు మేల్కొన్నప్పుడు, ఏ మేలూ
చేయడు. ఏ చెడు కార్యం చేయటానికైనా అతడు
నిరాకరించడు.



Translated by CLCI Bible College - Nidubrolu